www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 18 మార్చి 2023
5
పశ్చిమ గోదావరి



పాలకొల్లుతో సహా 175 స్థానాల్లో వైసిపి విజయం ఖాయం

ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్

ప్రజాశక్తి - పాలకొల్లు

రాబోయే ఎన్నికల్లో పాలకొల్లులో వైసిపి ఘన విజయం సాధిస్తుందని, రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో వైసిపి విజయం ఖాయమని ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కవురు మాట్లాడారు. గత ఎంఎల్‌సి ఎన్నికల సందర్భంగా నాడు ప్రతిపక్షంలో ఉన్న తాము టిడిపికి సహకరించామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత ఎన్నికల్లో టిడిపికి మెజార్టీ లేకపోయినా కుట్ర, కుతంత్రాలతో స్వతంత్ర అభ్యర్థిని బరిలోకి దింపి మద్దతు పలకడం వారి దిగజారుడు వదిలేస్తున్నారని అన్నారు. త్వరలో పాలకొల్లులో ఎస్‌సి, బిసి, మైనార్టీలతో భారీ బహిరంగసభ నిర్వహించనున్నట్లు చెప్పారు. వీరవాసరం మండలంలో శివారు గ్రామానికి చెందిన బిసి సామాజిక తరగతికి చెందిన తనకు జగన్ ఇచ్చిన ప్రోత్సాహంతో ఈ స్థాయికి వచ్చానని, జీవితాంతం జగన్‌కు తోడుగా ఉంటానని చెప్పారు.

జల్లులు.. గుండె గుభిల్లు

ఉపరితల ద్రోణి ప్రభావంతో శుక్రవారం ఉదయం నుంచి జిల్లాలో పలుచోట్ల వర్షపు జల్లులు పడుతున్నాయి. వాతావరణం చల్లబడటంతో ఎండ వేడిమితో అల్లాడిన జనం సేదతీరినా రైతులు మాత్రం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వరి పైరు ఈనిక దశలో ఉండటం వల్ల వర్షం ఎక్కువ కురిస్తే దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అదే సమయంలో ఉష్ణోగ్రతలు తగ్గడంతో ఆక్సిజన్ అందక చేపలు, రొయ్యలు తేలిపోయే ప్రమాదం ఉందని ఆక్వా రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

పెనుమంట్ర: ద్రోణి కారణంగా మండలంలో శుక్రవారం ఉదయం నుంచి ఒక మోస్తరు వర్షం కురిసింది. మాముడూరు, సోమరాజు ఇల్లింద్రపర్రు, గరువు, పొలమూరు, ఆలమూరు, భట్లమగుటూరు, ఓడూరు, నెలమూరు, వెలగలేరు, మార్టేరు, మల్లిపూడి, జుత్తిగ, పెనుమంట్రతోపాటు ఆయా గ్రామాల్లో వర్షం కురిసింది.

పాలకొల్లు: నియోజకవర్గంలో శుక్రవారం తెల్లవారుజాము నుంచి వాతావరణం పూర్తిగా మారి వర్షం కురుస్తోంది. రెండు రోజులుగా వాతావరణం చల్లబడిన సంగతి తెలిసిందే. మారిన వాతావరణంతో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న రైతులు ఉష్ణోగ్రతలు తగ్గడంతో ఒకింత ఇబ్బంది తప్పిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

పాలకొల్లు రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో ఓ



పాలకొల్లులో..



మొగల్తూరులో..

మోస్తరు వర్షం కురిసింది. అయితే ఈనిక దశలో ఉన్న వరిపైరుకు ఈ వర్షం వల్ల నష్టం తప్పదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

మొగల్తూరు: శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో కురిసిన వర్షంతో రహదారులపై నీరు నిలిచింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షపు జల్లులు పడుతూనే ఉన్నాయి.



శాస్త్రవేత్తలు, అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

రైతులకు లాభసాటిగా కొబ్బరి సాగు

కలెక్టర్ ప్రశాంతి ఆదేశం

ప్రజాశక్తి - యలమంచిలి

కొబ్బరి సాగును నష్టపర్చే చీడ పురుగులను నిర్మూలించి రైతులకు లాభసాటి పంటగా తీర్చిదిద్దాలని ఉద్యానవన శాఖ శాస్త్రవేత్తలను, అధికారులను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో కొబ్బరి పంట తెగుళ్లపై శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులతో ఆమె సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయ సమీపంలో రైతు కృష్ణారావు కొబ్బరి తోటలో తెల్లదోమ నివారణకు (?) వేసే కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబాజీపేట ఉద్యాన పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త ఎన్‌బివి.చలపతిరావు మాట్లాడుతూ కొబ్బరి రైతులు ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల మనకు మేలు చేసే పురుగులను చంపుకుని, హాని చేసే పురుగులను పెంచుకుంటున్నామన్నారు. దీనివల్ల కొబ్బరి పంటకు 30 శాతానికిపైగా నష్టం వాటిల్లుతుందన్నారు. ఎరువులు, పురుగుమందులు పూర్తిగా మానేసి, సేంద్రియ పద్ధతిలో ఎరువులు వాడాలన్నారు. అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రానికి రైతులు వస్తే వారికి అవగాహన కల్పిస్తామని, ఉచితంగా మిత్ర పురుగులను సరఫరా చేస్తామని శాస్త్రవేత్త చలపతిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖాధికారి ఎ.దుర్గేష్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, శాస్త్రవేత్త ఎన్‌బివి.చలపతిరావు, తహశీల్దార్ లక్కు నరసింహారావు, ఎంపిడిఒ సిహెచ్.త్రిశూలపాణి పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారామ్మోహన్‌రాయ్ - భీమవరం కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - భీమవరం

మున్సిపాలిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేసి సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ పిలుపు మేరకు స్థానిక కలెక్టరేట్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. సమాన పనికి సమాన వేతనం అందించడంతోపాటు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాజారామ్మోహన్‌రాయ్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదని విమర్శించారు. అధికారంలోకి రాగానే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామన్న వాగ్దానం నేటికీ నెరవేరలేదని ఆరోపించారు. ప్రజలకు నిరంతర సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఆప్కోస్ వల్ల కార్మికుల ఉద్యోగ భద్రత లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వారి స్థానంలో కొత్త కార్మికులు నియమించట్లేదని, కార్మికులకు పని భారం పెరిగిందని విమర్శించారు. పర్మినెంట్ కార్మికులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కర్రి నాగేశ్వరరావు, కార్యదర్శి ధనాల వెంకట్రావు మాట్లాడుతూ కార్మికుల జీవితాల నుండి వసూలు చేస్తున్న పిఎఫ్ కార్మికుల ఖాతాల్లో జమ కావట్లేదని అనేక నెలలుగా పెండింగ్ ఉందని, వెంటనే పిఎఫ్ కార్మికుల అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులందరికీ బట్టలు, సబ్బులు, కొబ్బరి నూనె ఇవ్వాలని కోరారు. ఆప్కోస్‌లో టెక్నికల్ ఇబ్బందుల వల్ల ఆగిపోయిన కార్మికులందరినీ పనిలోకి తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం డిఆర్ఒ కృష్ణవేణికి అందజేశారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు, జిల్లా నాయకులు నీలాపు ఆదినారాయణ, నీలాపు రాజు, ఎం.ధనరాజు, బంగారు వరలక్ష్మి, ధనాల బాలయ్య, టి.భాను, నిమ్మకాయల ధనలక్ష్మి, ఎస్‌కె.నాగూర్, నీలాపు అప్పన్న, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



నినదిస్తున్న మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు

శివారు పొలాలకు నీటి కొరత రాకూడదు

ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ సూర్యతేజ

ప్రజాశక్తి - భీమవరం

శివారు ప్రాంత పంట పొలాలకు సాగునీటి కొరత లేకుండా చూడాలని ఇన్‌ఛార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.సూర్యతేజ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యతేజ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడిని అందించి రైతులకు లాభసాటి వ్యవసాయాన్ని అందించడమే మన ప్రథమ కర్తవ్యమన్నారు. ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించి, పూర్తిస్థాయి సేంద్రియ ఎరువులతో పంటలు పండించేలా రైతులకు మరింత అవగాహన కల్పించాలన్నారు. సేంద్రియ వ్యవసాయంతో వివిధ పంటలు పండిస్తే మంచి ఆరోగ్యం, తక్కువ ఖర్చుతో రైతులు ఆర్థికంగా బలపడతారని అన్నారు. రైతులకు నీటి వినియోగంపై రైతులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని, సాగునీటి ఇంబ్బందులు రాకుండా సంబధిత శాఖల అధికారులు, సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. నీటిచౌర్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని, అటువంటి సంఘటనలు జరిగితే సంబంధిత అధికారులు, సిబ్బంది బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. శివారు ప్రాంతాలకు నీరందని పరిస్థితుల్లో క్రాస్‌బండ్‌లను ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాలని, జిల్లాలో తాగునీటికి మొదటి ప్రాధాన్యతగాను, రెండో ప్రాధాన్యతను వ్యవసాయానికి నిర్ణయించి నీటిని సరఫరా చేయాలని సూచించారు. జిల్లాస్థాయిలో నీటి సరఫరాపై ఇబ్బందులు పరిష్కరించేందుకు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా పంటలకు నీటి సరఫరాలో ఇబ్బంది కలిగితే కంట్రోల్ రూమ్‌కు సమాచారం తెలియజేయాలని సూచించారు. జిల్లాలో 99 శాతం రైతులు ఇకెవైసి పూర్తయ్యిందని, నూటికి నూరుశాతం పూర్తి చేయాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి సదరు జాబితాలను ఆర్‌బికెల్లో సోషల్ ఆడిట్ రైతుల పరిశీలనార్థం ఉంచి, రైతుల అభ్యంతరాలను స్వీకరించాలని అన్నారు. ఈ ప్రక్రియ ఈ నెల 17వ తేదీతో ముగుస్తుందని తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా వాటర్ రిసోర్స్ అధికారి పి.నాగార్జునరావు, డిఎల్‌డిఒ కెసిహెచ్.అప్పారావు, నాబార్డు డిడిఎం టి.అనిల్‌కాంత్, డిసిఒ ఎం.రవికుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ కె.మురళీకృష్ణ, జిల్లా హార్టికల్చర్ అధికారి ఎ.దుర్గేశ్, విద్యుత్ శాఖాధికారి ఫీర్‌అహ్మద్‌ఖాన్, సివిల్ సప్లయాస్ డిఎం టి.శివరామప్రసాద్, ఎల్‌డిఎం ఎన్.వెంకటరమణ, జిల్లా మత్స్య శాఖ అధికారి బి.రాజకుమార్, శాస్త్రవేత్తలు, వ్యవసాయ, నీటిపారుదల, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి జెసి సూర్యతేజ

అక్రమ లేఅవుట్లు నిరోధించాలి


జిల్లాలో అక్రమ లేఅవుట్లు వేయకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఇన్‌ఛార్జి జెసి ఎం.సూర్యతేజ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో రెవెన్యూ, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, టౌన్‌ప్లానింగ్, పంచాయతీ అధికారులతో అక్రమ లేఅవుట్లపై ఆయన సమీక్షించారు. అక్రమ లేఅవుట్ల వల్ల ప్రజలు మోసపోయి అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అక్రమ లేఅవుట్లు వేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆమోదం పొందిన ప్లాన్ ప్రకారం లేఅవుట్లు వేయాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో డిఆర్ఒ కె.కృష్ణవేణి, ఆర్‌డిఒ దాసి రాజు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్ ఎం.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

ఎపి జెఎసి అమరావతి అసోసియేట్ ఛైర్మన్ ఫణి పేర్రాజు

ప్రజాశక్తి - భీమవరం

ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని, ఉద్యోగులంతా కలిసికట్టుగా ముందుకు సాగాలని ఎపి జెఎసి అమరావతి అసోసియేట్ ఛైర్మన్ ఫణి పేర్రాజు పిలుపునిచ్చారు. ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫణి పేర్రాజుతోపాటు జనరల్ సెక్రటరీ చేబ్రోలు కృష్ణమూర్తి, కోఛైర్మన్ ఎస్.శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జనరల్ కృష్ణమోహన్ శుక్రవారం జిల్లాలోని ఉద్యోగులను కలిశారు. భీమవరం కలెక్టరేట్లోని ఉద్యోగులు నల్లబాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. భీమవరం మున్సిపల్, తహశీల్దార్ కార్యాలయ ఉద్యోగులు, ఆర్‌టిసి డిపోలో సిబ్బందిని, కలెక్టరేట్‌లోని వివిధ శాఖల ఉద్యోగులను నేతలు కలిసి ఎపి జెఎసి అమరావతి ఆధ్వర్యంలో చేపట్టబోయే ఉద్యమంలో అన్ని శాఖల ఉద్యోగులు భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా ఫణి పేర్రాజు మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిఎ బకాయిలను తక్షణం మంజూరు చేయాలని కోరారు. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. జిల్లా కేంద్రాల్లో హెచ్‌ఆర్‌ఎ 16 శాతం అందించాలని డిమాండ్ చేశారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను ఎటువంటి షరతులూ లేకుండా రెగ్యులర్ చేయాలని కోరారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంక్షేమానికి తాము అడ్డు కాదని, అయితే ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు అందించడానికి ఇబ్బందేమిటని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో ఏప్రిల్ ఐదో తేదీన జరిగే రాష్ట్ర విస్తృత సమావేశంలో ఉద్యమ కార్యాచరణపై చర్చించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎపి జెఎసి అమరావతి అసోసియేట్ జిల్లా ఛైర్మన్ ఎస్.శివశంకర్, కన్వీనర్ కె.ఫణికుమార్, రెవెన్యూ జిల్లా సెక్రటరీ ఎం.రామప్రసాద్‌రాజు, కలెక్టరేట్ పరిపాలనాధికారి వై.దుర్గాకిషోర్, వివిధ శాఖల ఉన్నతోద్యోగులు ఎ.సత్యనారాయణ, వి.వెంకటేశ్వరరావు, వివి.పెద్దిరాజు, పి.జగన్మోహన్, జి.కళ్యాణి, పి.గౌతమి, సాంబశివరావు, డిటి.సూర్యనారాయణరాజు, సాయి, జీవన్, సుభాష్, రమా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఫణి పేర్రాజు



మ్యాప్‌లను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

ఆక్రమణలకు గురైన చెరువులను సర్వే చేయిస్తాం

ఆర్‌డిఒ దాసి రాజు

ఉండి: గ్రామంలోని హరిజన చెరువుతోపాటు మరో ఆరు చెరువులను కూడా సర్వే చేయించి ఆక్రమణదారులకు నోటీసులిస్తామని భీమవరం ఆర్‌డిఒ దాసి రాజు అన్నారు. పాములపర్రులో హరిజన చెరువు ఆక్రమణకు సంబంధించి వచ్చిన ఫిర్యాదుపై ఆర్‌డిఒ శుక్రవారం ఆ గ్రామంలో పర్యటించి విచారణ జరిపారు. ఈ సందర్భంగా దాసి రాజు మాట్లాడుతూ గ్రామంలో మొత్తం ఏడు చెరువులు ఉన్నాయని, అవీ ఆక్రమణల్లో ఉన్నాయని అనుమానంగా ఉందని, మొత్తం ఏడు చెరువులు శనివారం నుంచి సర్వే చేయిస్తామని తెలిపారు. ఎవరైనా చెరువులను ఆక్రమిస్తే స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని, లేనిపక్షంలో అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. గ్రామ సర్పంచి కేశన శాంతికుమారి బలుసులరావు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ అన్నదమ్ముల్లా ఐకమత్యంగా ఉంటామని, ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్పరాజ్, ఎపి బహుజన సమాఖ్య జెఎసి రాష్ట్ర అధ్యక్షులు కోన జోసెఫ్, తాళ్లూరి మధు మాట్లాడుతూ దళితుల సమస్యల పరిష్కారం కోసం, గ్రామంలోని ప్రజలందరి మధ్య సఖ్యత కోసం పాటుపడతామని అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి యడవెల్లి వెంకటేశ్వరరావు, తహశీల్దార్ మల్లపు రవీంద్రకుమార్, డిప్యూటీ తహసిల్దార్ ఎస్.వీరాస్వామినాయుడు, ఆర్‌ఐ వి.ఆంజనేయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆశాజ్యోతి, విఆర్ఒ ప్రసాద్, గ్రామ సర్వేయర్ శివ నాగబాబు పాల్గొన్నారు.


ఎట్టకేలకు వీరవాసరం పంచాయతీ షాపుల వేలం

వీరవాసరం: కొంతకాలంగా పెండింగులో ఉన్న వీరవాసరం పంచాయతీ షాపుల వేలం పాట శుక్రవారం నిర్వహించారు. పాటదారులు, స్థానికుల అభ్యంతరాల మధ్య సాగిన ఈ వేలం పాట నిర్వహణలో అధికారుల తీరుపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పంచాయతీ నిర్దేశించిన కనీసపు పాట ధర నిర్ణయం పట్ల అధికారుల గుట్టుగా వ్యవహరించారనే ఆరోపణలున్నాయి. మొత్తం 14 షాపులకుగాను రెండు షాపుల వేలం వాయిదా పడగా, 12 షాపులను వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ విధంగా షాపుల ద్వారా మూడు సంవత్సరాల కాలపరిమితితో పంచాయతీకి మొత్తం రూ.57.66 లక్షల ఆదాయం సమకూరింది. గతం కంటే ఈసారి అదనంగా రూ.19.94 లక్షల ఆదాయం లభించింది. ఈ కార్యక్రమంలో సర్పంచి చికిలే మంగతాయారు, కార్యదర్శి ప్రసాద్, ఇఒపిఆర్‌డి

శశిలో అన్వేషణ-2023 ప్రారంభం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

శశి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవం అన్వేషణ-2023 శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ముఖ్యఅతిథులుగా సినీ నటులు సత్యదేవ్, సవర్ట్ కంపెనీ సిఇఒ సంకర్ష్‌చంద్ విచ్చేశారు. కళాశాల ఛైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాల వైస్ ఛైర్మన్ మేకా నరేంద్రకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు శశి అన్వేషణ ద్వారా తమ ప్రతిభను సాంకేతిక, సాంస్కృతిక రంగాల్లో ప్రదర్శించి విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ శశి అన్వేషణ ఫెస్ట్‌లో సుమారు 3800 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. సవర్ట్ కంపెనీ సి.ఈ.వో సంకర్ష్ చంద్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకుని అందులో రాణించాలని ఆకాంక్షించారు. సినీనటుడు సత్యదేవ్ మాట్లాడుతూ విద్యార్థులు సమయ పాలన పాటించి ఆత్మ విశ్వాసంతో తమ ప్రతిభను వ్యక్తీకరించాలన్నారు. అనంతరం అకడమిక్ మెరిట్ సాధించిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను బహుమతులుగా అందించారు. పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్పో, టెక్నికల్ క్విజ్ మొదలగు సాంకేతిక, సాంస్కతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్వేషణ కోఆర్డినేటర్ డాక్టర్ టి.సుబ్రహ్మణ్యం, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న సంకర్ష్‌చంద్

టెండర్ విధానం రద్దు కోరుతూ ఎపి సీడ్స్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - తణుకు రూరల్

ఎపి సీడ్స్ కార్మికుల ఉపాధిని దెబ్బతీసే టెండర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎపిఎస్ఎస్‌డిసి కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. టెండర్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులపై కక్ష సాధింపు చర్యలు ఆపాలని, పాత విధానాన్ని కొనసాగించాలని, విత్తన అభివృద్ధి సంస్థలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్లు, పెన్షన్లు ఇవ్వాలని పెద్దఎత్తున నినదించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా కార్మికులు ఈ సంస్థలో హమాలీలుగా పని చేస్తున్నారని తెలిపారు. టెండర్ విధానంపై కార్మికులకు ఎలాంటి నోటీసూ ఇవ్వకుండా అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడాన్ని ఖండించారు. కార్మికుల హక్కులను ప్రభుత్వమే అమలు చేయకపోతే ఎలాగని ప్రశ్నించారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ప్రతాప్ హెచ్చరించారు. యూనియన్ అధ్యక్షులు టి.రామకృష్ణ మాట్లాడుతూ తాము కష్టపడి బతుకుతుంటే ఇదీ లేకుండా కొందరు తమపై అనవసర నిందలు వేస్తున్నారన్నారు. తమకు కష్టపడి పని చేయడమే తెలుసని, ఈ ఉపాధిని దెబ్బతీయొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి గుబ్బల గోపీ, యూనియన్ కార్యదర్శి గాది త్రిమూర్తులు, సాంబశివరావు, బి.శ్రీహరి, కె.వెంకటరమణ, యు.సూరిబాబు, డి.నాగేశ్వరరావు, ఎ.సత్యనారాయణ, జి.సతీష్, సిహెచ్.ఏసు, డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో నినదిస్తున్న కార్మికులు



మధుకు విరాళం అందజేస్తున్న సాంబమూర్తి

సాంబమూర్తి సేవాదృక్పథం అభినందనీయం

సిపిఎం మాజీ ఎంపీ పి.మధు

ప్రజాశక్తి - భీమవరం

గొప్ప ఆలోచనతో.. సేవా దృక్పథంతో ప్రజాఉద్యమానికి సిపిఎం సీనియర్ నేత ఆదూరి సాంబమూర్తి విరాళం అందించడం అభినందనీయమని సిపిఎం మాజీ ఎంపీ పి.మధు అన్నారు. సాంబమూర్తి జిల్లాలో ప్రజా ఉద్యమాల నిమిత్తం సిపిఎం జిల్లా కేంద్రానికి రూ.రెండు లక్షల విరాళం మధుకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మధు సాంబమూర్తిని అభినందించి మాట్లాడారు. ఉద్యమాల పట్ల నిబద్ధత, పట్టుదలతో నిజాయతీగా విరాళం అందించడం గొప్పతనమన్నారు. ఈ జిల్లా ఉద్దరాజు రామం వంటి ఎంతోమంది గొప్ప నాయకులను అందించిందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం మాట్లాడుతూ సాంబమూర్తి సిపిఎం నేతగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ప్రజాఉద్యమాలకు ఆయన అందిస్తున్న సహకారం మరులేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, కవురు పెద్దిరాజు, చింతకాయల బాబూరావు, నేతలు జక్కంశెట్టి సత్యనారాయణ, అరుణ్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతలో దూసుకెళ్తున్న భారత్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ప్రపంచ దేశాలకు దీటుగా భారత్ ఆధునిక సాంకేతికతలో దూసుకెళ్తోందని మహర్షి రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వేదిక్ టెక్నాలజీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఆమంచి కార్తీక్ తెలిపారు. ఎపి నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలే ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్‌శంకర్‌రెడ్డి పర్యవేక్షణలో ప్రాచీన భారతదేశంలో అధునాతన సైన్స్ అండ్ టెక్నాలజీస్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథి కార్తీక్ మాట్లాడుతూ భారతదేశానికి చెందిన ఎంతోమంది శాస్త్రవేత్తలు అహర్నిశలు శ్రమించి ఎన్నో ఆవిష్కరణలకు రూపకల్పన చేశారన్నారు. అనంతరం కార్తీక్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్‌లు డాక్టర్ జిఆర్‌కె.శాస్త్రి, డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ టి.కురుమయ్య, ఆచార్యులు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ రమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్తీక్

ప్రీ ఫైనల్ పేపర్లు లీకేజీ దారుణం : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - భీమవరం

పదో తరగతి ప్రీ ఫైనల్ పేపర్లు పరీక్షల ముందు రోజూ యూట్యూబ్లో లీక్ ఇవ్వడం దారుణమని, అధికారుల పనితీరుకు ఇది అద్దం పడుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.వాసు విమర్శించారు. పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షల నేపథ్యంలో వివిధ సమస్యలపై ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో శనివారం నేతలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడారు. ప్రస్తుతం పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రీ ఫైనల్ ప్రశ్నా పత్రాలు ముందు రోజు యూట్యూబ్‌లోనే ప్రత్యక్షమవుతున్నాయని విమర్శించారు. అధికారులు విధుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో ఈ ఘటన అర్థం పడుతుందన్నారు. అధికారుల తీరు ఇలానే ఉంటే ఏప్రిల్‌లో నిర్వహించే పబ్లిక్ పరీక్షలు ఏ విధంగా నిర్వహిస్తారో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రశ్నాపత్రం లీకేజీలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు వి.భానుప్రకాష్, నాయకులు పి.అవినాష్ గణేష్ ఉన్నారు.

అనర్హుల పట్టాలు రద్దు చేస్తాం : తహశీల్దార్

ప్రజాశక్తి - వీరవాసరం

ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న లేఅవుట్లలో ఇంటి స్థలం పొందిన వారిలో అనర్హులుంటే వారు ఆ స్థలంలో ఇల్లు నిర్మించుకున్నా పట్టాలను రద్దు చేస్తామని తహశీల్దార్ ఎం.సుందరరాజు శుక్రవారం స్పష్టం చేశారు. రాయకుదురులో జగనన్న లేఅవుట్లలో ఇంటి స్థలాల కేటాయింపునకు గతంలో సుమారు 260 మందిని ఎంపిక చేశారు. అయితే వారిలో సుమారు 52 మంది అనర్హులను జాబితా నుండి తొలగించారు. దీంతో వారు తాము అర్హులమేనని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు పరిశీలించి వారికి అర్హులుగా గుర్తించి వారికి 2020లో ఎండార్సుమెంట్ అందజేయడం జరిగింది. ఎండార్సుమెంట్ పొందిన వారి పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడంతో వీరికి ఇళ్ల స్థలాల కేటాయింపు అడ్డంకిగా మారింది. ఈ విషయాన్ని పలు దఫాలుగా భీమవరం ఎఎంసి వైస్ ఛైర్మన్ చిలకపాటి సునీత, డైరెక్టర్ కడలి ధర్మారావు, రాంబాబు ఆధ్వర్యంలో కొంతమంది లబ్ధిదారులు శుక్రవారం తహశీల్దార్‌ను కలిశారు. ఎండార్సుమెంట్ ఇచ్చారు కాబట్టి తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. దీనికి తహశీల్దార్ స్పందిస్తూ అర్హులకు తప్ప అనర్హులుంటే ఇంటి స్థలాలు కేటాయించలేమని తెలపడంతో లబ్ధిదారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము అర్హులమని తేల్చిన తరువాతే ఎండార్సుమెంట్ ఇచ్చారని తెలిపారు. ఇళ్లు నిర్మించుకున్న వారిలో కూడా అనర్హులున్నారంటూ వారు తహశీల్దార్ దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించారు. మరోసారి పరిశీలిస్తామని అనర్హులని తేలితే వారి పట్టా రద్దు చేస్తామని అందుకు లబ్ధిదారులు పరిశీలనకు ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్ఐ రోజ్‌వెల్ట్, విఆర్‌లు పాల్గొన్నారు.

కవురు శ్రీనివాస్‌కు సత్కారం

పాలకొల్లు రూరల్:మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్వ సభ్య సమావేశం ఎంపిపి చిట్టూరి కనకలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్‌ను ఎంపిపి గ్రామాలనుండి సత్కరించారు. ఎంపిటిసిలు గెలిచిన శ్రీనివాస్‌ను నేతలు అభినందించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అన్నయ్య మరింత ముందుకు సాగుతూ మంత్రి పదవిని అలంకరించాలని తెలిపారు. కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ ఆశీస్సులతో ఇంత వాడినయ్యానని తెలిపారు. ఎవరికి సమస్య వచ్చినా తనకు చెప్పాలని, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఒ, వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఐటిఐ విద్యార్థులు అప్రెంటీస్ చేయాలి

ప్రజాశక్తి - ఉండి

ఐటిఐ పూర్తి చేసిన ప్రతి విద్యార్థీ తప్పకుండా అప్రెంటీస్ పూర్తి చేయాలని, అప్పుడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగాలు వస్తాయని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రీజినల్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు అన్నారు. ఉండి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్, జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు అధ్యక్షతన కేంద్ర వృత్తి నైపుణ్యాభివృద్ధి ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐటిఐ పూర్తి చేసిన ప్రతి విద్యార్థీ అప్రెంటీస్ షిప్ తప్పకుండా చేయాలన్నారు. అది పూర్తిచేసిన విద్యార్థులకు మాత్రమే ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగాలు వస్తాయని సూచించారు. కార్యక్రమంలో విజయవాడ డిప్యూటీ డైరెక్టర్ చంద్రమౌళి, కాకినాడ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగవర్ధన్ రావు, ఏలూరు పారిశ్రామిక శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్, జిల్లా కన్వీనర్ పి.రజిత పాల్గొన్నారు

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి - కాళ్ల

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని కాళ్ల పిహెచ్‌సి డ్రాయింగ్ అధికారి ఎం.గులాబ్ రాజ్‌కుమార్ అన్నారు. దొడ్డనపూడిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. 104, పిహెచ్‌సి సిబ్బందితో ఫ్యామిలీ ఫిజీషియన్‌ను నిర్వహించారు. 105 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు ఎఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్, 104 సిబ్బంది పాల్గొన్నారు.

MUNICIPAL CORPORATION, ELURU

e-PROCUREMENT TENDER NOTICE No. 207-222/GGMP-Grant, GGMP - Mpl. Funds & General /2022-23, Dated: 16-03-2023

The Commissioner, Municipal Corporation, Eluru, invites tenders from interested, eligible bidders for **"Providing CC Roads, CC Drains, Conversion of Existing Building into Ward Secretariat, Improvement to the Fire Station Center, Construction of Multipurpose Community Hall, Providing Borewells, Construction of Shed for Office Room Hindu Burial Ground, Providing Bathing Ghats, Providing Plantation, Minor Repairs to NTR Park, Improvement of Burial Grounds, Compost Yard and Parks at Various Places in Municipal Corporation, Eluru"** Total No of works is 16 with an amount of **Rs.121.11 Lakhs.**

Tender schedules are available on e-procurement market place from 18-03-2023. Last date of receipt of tenders is 27-03-2023. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner Municipal Corporation, Eluru, Eluru District (Phone / Fax : 08812 - 245990)

Sd/- **COMMISSIONER,** Municipal Corporation, Eluru

గ్రామపంచాయతీ కార్యాలయం, లోడిదలంక, కలిదిండి మండలం

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం. /2023 తేది.17-03-2023

కలిదిండి మండలం, లోడిదలంక గ్రామపంచాయతి ఏరియాలో క్రింది తెలిపిన పనులు చేయుటకు కాంట్రాక్టు పద్ధతిపై ముగ్గురు వ్యక్తులు ఒక సంవత్సరం ది. 01-04-2023 నుండి 31-03-2024 వరకు పనులు చేయుటకు లోడిదలంక గ్రామపంచాయతి కార్యాలయం నందు ది. 24-03-2023వ తేదీన ఉదయం 11 నుండి 12 గంటల వరకు టెండర్లు స్వీకరించబడును. ఆవిధంగా రాబడిన టెండర్లు అదేరోజు 12.30 నిమిషాలకు టెండరుదారుల సమక్షంలో తెరవబడును. మిగిలిన విషయములు కార్యాలయము పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	టెండర్లు దారుని వివరము	ధరావతు
1	స్వీపర్ (ఒక వ్యక్తి సేవలు)	రూ. 1000/-
2	ట్యాంక్ వాచర్ (ఒక వ్యక్తి సేవలు)	రూ. 1000/-
3	ఎలక్ట్రీషియన్ (ఒక వ్యక్తి సేవలు)	రూ. 1000/-

నోటీసు: 1. పూర్వం అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2. గ్రామపంచాయతి నిధులను బట్టి జీతాలు ఇవ్వబడును.
3. టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతి వారికి పూర్తి అధికారం కలదు.

సం/- **బండి సత్యనారాయణ, సర్పంచ్**, లోడిదలంక, కలిదిండి మండలం
సం/- **వై.చిరంజీవిరావు, పంచాయతి కార్యదర్శి**, లోడిదలంక, కలిదిండి మండలం

కార్మికవర్గంపై బిజెపి తీరును ఖండిస్తూ ధర్నా

ప్రజాశక్తి - తణుకు రూరల్

త్రిపురలో కార్మికవర్గంపై బిజెపి, ఆర్ఎస్ఎస్ చేస్తున్న దాడులను ఖండించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పి.వి.ప్రతాప్ అన్నారు. తేతలి వైజంక్షన్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు రావడం ప్రారంభంకాగానే బిజెపి, ఆర్ఎస్ఎస్ దాడులు చేయడం జరిగిందన్నారు. నేటికీ త్రిపురలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసి, నియంతృత్వం ధోరణికి పాల్పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యకర్తలు గుబ్బల గోపి, టి.రామకృష్ణ, శ్రీహరి, కృష్ణ, రమణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పదో తరగతి విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పి.నాగేంద్ర, టి.రవితేజ తెలిపారు. స్థానిక సుబ్బారావుపేట సాయి సంజీవ మున్సిపల్ మెమోరియల్ హైస్కూలును శుక్రవారం ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పి.నాగేంద్ర, టి.రవితేజ సందర్శించారు. ఈ సందర్భంగా వారు పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. లక్ష్యాన్ని ఎంచుకుని దానికి అనుగుణంగా ఇప్పటి నుంచి అడుగులు వేయాలన్నారు. విద్యార్థి ఆసక్తిని బట్టి ఏ గ్రూప్‌లో చేరితే బాగుంటుందో సలహా ఇచ్చారు.10వ తరగతి విద్యార్థులు ఒత్తిడి గురి కాకుండా ఉండాలన్నారు. పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలని వారు కోరారు.

పోషకాహారం తీసుకోవాలి : డిఎంహెచ్ఒ

తాడేపల్లిగూడెం:బాల బాలికలు పోషకాహారం తీసుకోవాలని డిఎంహెచ్ఒ డి.మహేశ్వరరావు తెలిపారు. మాధవరం పిహెచ్‌సిని డిఎంహెచ్ఒ శుక్రవారం సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం జగన్నాథపురం గ్రామంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి హెచ్‌బి పరీక్షల గూర్చి ప్రధానోపాధ్యాయులకు, బాలబాలికలకు వివరించారు. పోషకాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచి ఉండ్రాజవరపు చంద్రిక అధ్యక్షతన సచివాలయ వాలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఆయన వెంట వైద్యాధికారి కె.శైలజ, మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవి.లక్ష్మణరావు, ఆరోగ్య విస్తరణాధికారులు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.4 లక్షల విరాళం

ప్రజాశక్తి - ఆచంట

ఆచంట రామేశ్వరస్వామి దేవస్థానానికి ఓ యాత్రికుడు రూ.4 లక్షల విరాళం అందజేశారు. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా తిరునాళ్లలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసుకున్న కొత్తపేటకు చెందిన బొక్కా లోకేష్ దేవస్థానం అభివృద్ధికి రూ.4 లక్షలు అందజేశారు. దేవస్థానం ఇఒ రామచంద్ర కుమార్, ఛైర్మన్ నెక్కంటి రామలింగేశ్వరరావు, సర్పంచి కోట సరోజిని వెంకటేశ్వర రావు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్ కుమార్ సమక్షంలో అందజేశారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - పెనుమంట్ర

అంగన్‌వాడీలకు ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీని అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. శుక్రవారం మార్టేరు రోటరీ క్లబ్‌లో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు వైట్ల ఉషారాణి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వేతనాలను తెలంగాణా కంటే అదనంగా పెంచుతామని ముఖ్యమంత్రి హామీ నీటి మీద రాతగా మిగిలిందన్నారు. అంగన్వాడీలకు గ్రాడ్యూటీ అమలు చేయాలన్నారు.ఈ మేరకు ఈనెల 20న విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే మహాధర్నాలో అంగన్వాడీలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీల ప్రాజెక్టు లీడర్ కె.తులసి మాట్లాడారు. సమావేశంలో అంగన్వాడీ వర్కర్ సరస్వతి, పెనుగొండ, ఆచంట, పెనుమంట్ర మండలాలకు సంబంధించి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పెనుగొండ:రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం ములపర్రు, ఇలపర్రు చినమల్లం టిడిపి కార్యకర్తలతో పితాని మాట్లాడారు. గ్రామ కమిటీలను బలోపేతం చేయాలన్నారు. అధిష్టానం పిలుపు మేరకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. 'రాష్ట్రానికి ఇదేం ఖర్మ' కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఎప్పటికప్పుడు బూత్ స్థాయిలో ఓటర్లను నమోదు కాకుండా, టిడిపి సానుభూతి ఓట్లను తొలగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించాలన్నారు. కార్యక్రమంలో గంధం వెంకటరాజు సర్పంచి సుబ్రహ్మణ్యం, గుత్తుల లోకేష్ కేత సత్తిబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూడికతీత పనుల పరిశీలన

మొగల్తూరు:మండలంలోని గ్రామాల్లో ఉపాధి హామీలో భాగంగా చేపట్టిన చెరువు పూడికతీత పనులను జెడ్‌పిటిసి తిరుమల బాపూజీ, వైస్ ఎంపిపి కైలా సుబ్బారావు శుక్రవారం పరిశీలించారు. అమృత్ సరోవర్ పథకంలో భాగంగా మండలంలోని ఐదు చెరువుల్లో రూ.12.67 లక్షలతో చేపట్టిన పూడికతీత పనులను జెడ్‌పిటిసి, వైస్ ఎంపిపిలు పరిశీలించారు. నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఆర్‌సి ఆనంద్ కుమార్, ఎపిఒవై శ్రీనివాసరావు, ఇఒపిఆర్‌డి మేడిది నవీన్ కిరణ్, టెక్నికల్ అసిస్టెంట్ జవ్వాది వెంకటేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

వన్ టైం సెటిల్‌మెంట్‌కు వడ్డీ లేదు

ఆకివీడు:ఆస్తి పన్ను బకాయిలపై వన్ టైం సెటిల్మెంట్‌కు వస్తే వడ్డీ లేదని నగర పంచాయతీ అధికారులు ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయని కమిషనర్ తిరుమలరావు తెలిపారు. తమ పరిధిలోని ఆస్తులకు చెల్లించాల్సిన పన్నులు ఏక మొత్తంగా చెల్లించిన వారికి వడ్డీ మినహాయింపు ఇస్తామని తెలిపారు. మార్చి 31వ తేదీలోగా చెల్లించిన వారికి మాత్రమే ఈ నిబంధనలు వర్తిస్తాయని చెప్పారు. ఈ పన్నులు వసూళ్లకు గాను కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కౌంటర్ ఆదివారం ఇతర సెలవు రోజుల్లో కూడా పనిచేస్తుందని తెలిపారు.

25, 26 తేదీల్లో ఎస్ఆర్‌కెఆర్‌లో వర్క్‌షాప్

భీమవరం రూరల్:ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 25, 26న సంకల్ప 2కె 23' పేరిట రెండు రోజులపాటు ఎలక్ట్రికల్ వెహికల్స్‌పై వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం.జగపతిరాజు చెప్పారు. దీనికి సంబంధించి వాల్ పోస్టర్‌ను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం హెడ్ బిఆర్‌కె.వర్మ మాట్లాడారు. ఈ వర్క్ షాప్ ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం

ప్రజాశక్తి - పాలకోడేరు

విద్యార్థులు ఎప్పటికప్పుడు వ్యక్తిగత పరిశుభ్రతపై, పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని హెల్త్ సూపర్‌వైజర్ శంకర్ అన్నారు. గొరగనమూడి, గొల్లలకోడేరు, కుముదువల్లి, పాలకోడేరు జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం విద్యార్థులకు బరువు, ఎత్తు చూశారు. అనంతరం పిహెచ్‌సి డాక్టర్ రంగం నాయుడు సూచనలతో వైద్య సిబ్బంది హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గొరగనమూడి హైస్కూల్లో విద్యార్థులకు శుభ్రత, పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు శుభ్రత పాటించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రతి విద్యార్థీ గుడ్డుతో కూడిన భోజనాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు ఎం.విజయప్రసాద్, శ్రీను, బురాన్ ఖాన్, ఎఎన్ఎంలు వేదకుమారి, ఉషారాణి, ఉషా సుందరి పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

ప్రస్తుతం ఏలూరు జిల్లా, పెదవేగి మండలం, న్యాయంపల్లి గ్రామ కాపురస్తులైన పరసా నాగరాజు, తండ్రి: రాటాలు అను నాకు కామవరపుకోట మండలం, ఉప్పలపాడు గ్రామ పరిధిలో **దాక్యుమెంటు నెం. 2993/2017 దీని లింక్ దాక్యుమెంటు నెం. 2459/2013 మరియు దాక్యుమెంటు నెం. 1637/2018 దీని లింకు దాక్యుమెంటు నెం. 2994/2017** అను నెంబర్లు గల డాక్యుమెంట్సు ది.06-03-2023వ తేదీ జిరాక్సు నిమిత్తం న్యాయంపల్లి గ్రామం మా ఇంటి వద్ద నుండి పెదవేగి గ్రామంనకు బైక్‌పై తీసుకుని వెళ్ళుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. కావున దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

పరసా నాగరాజు, తండ్రి: రాటాలు,
న్యాయంపల్లి, పెదవేగి మండలం,
ఏలూరు జిల్లా. సెల్: 63005 23334

ప్రకటన

మహారాజశ్రీ తణుకు 1st అడిషనలు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో

O.S. No. 621/2021

Between:
వాది: మల్లిడి చంద్రమోహన్ వెంకటరెడ్డి
ప్రతివాది: ఏరువాక పార్వతి, W/o. బాబి, 35 సం॥లు, డో.నెం. 2-23-18/3, మసీదుపేట, ఎలిమెంటరీ స్కూలు దగ్గర, వెటర్నరీ హాస్పటల్ రోడ్డు, తాడేపల్లిగూడెం టౌన్, మండలము, తాడేపల్లిగూడెం JCJ.

పై నెంబరు దావా నందు మరియూ తోడజప్తు కోరుచూ దాఖలు చేసిన I.A. 803/21 పిటీషను నందు ప్రతివాది రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు నోటీసులు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున Substitute of Service ద్వారా అమలు నిమిత్తము **ది. 06-4-2023 సం॥రం తేదీనకు వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయము గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షము నందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//By Order//
వి.ఎన్.శ్రీనివాసరెడ్డి
వాది తరపు అడ్వకేట్
తణుకు, సెల్:9441035648
తణుకు
18-3-23

In The Court Of The Hon'ble Addl. Senior Civil Judge :: Eluru

I.A.No. 931/2022
in O.S.No. 219/2009

Between:
Tammana Vijaya Kumari ...Petitioner /Plaintiff
AND
Golla Panduranga Rao (Died) and Others ...Respondents /Defendants

TO:
R-15: Golla Jyothi Lakshmi, D/o. (Late) Venkateswara Rao, D.No. 5-45, Pothunuru Village, Denduluru Mandal, W.G.Dist.

పై నెంబరు పిటీషనులో శ్రీ కోర్టు వారు 15వ రెస్పాండెంటు హాజరు నిమిత్తం పలుమార్లు నోటీసులు ఆర్డరు వేసినప్పటికీ మీరు తీసుకొనక కాలయాపన చేసినందున మీయొక్క హాజరు నిమిత్తం **ది.31-03-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు వాయిదా వేసియున్నారు.** కావున మీరు స్వయంగా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కాని ఎడల మీ పరోక్షమున పై నెంబరు పిటీషను పరిష్కరింప బడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

G.V.ANAND KUMAR
Advocate, God's Villa,
Ashok Nagar, Eluru.
Cell: 98484 27001, 79891 19214

In the Court of the Principal Junior Civil Judge, Tanuku

O.S. 291/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...Plaintiff
Vs
Borra Murraju, another ...Defendants

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. బొర్రా ముర్రాజు, S/o. మాణిక్యం, హిందువు, పురుషుడు, 67 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నరసాపురం JCJC.
2. వేముల యర్రయ్య, S/o. సూరన్న, హిందువు, పురుషుడు, 55 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నరసాపురం JCJC.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది. 20-03-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, అట్లు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

T.RAMADEVI
Advocate, Tanuku

In the Court of the Principal Junior Civil Judge, Tanuku

O.S. 300/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), ...Plaintiff
Vs
Borra Srilakshmi, another ...Defendants

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. బొర్రా శ్రీలక్ష్మి, W/o. వెంకటలక్ష్మి, హిందువు, స్త్రీ, 57 సం॥లు, డో.నెం. 5-21/ఎ, అడవిపాలెం, యలమంచిలి మండలం, నరసాపురం JCJC.
2. తొంట శ్రీనివాసరావు, S/o. రామారావు, హిందువు, పురుషుడు, 50 సం॥లు, శంభునిపేట, పాలకొల్లు, పాలకొల్లు JCJC.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది. 20-03-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, అట్లు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku

In the Court of the I Additional Junior Civil Judge, Tanuku

O.S. 304/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...Plaintiff
Vs
Peethani Durgabhavani, another ...Defendants

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. పీతాని దుర్గాభవాని, W/o. సత్యమూర్తి, హిందువు, స్త్రీ, 46 సం॥లు, డో.నెం. 6-52, అడవిపాలెం, యలమంచిలి మండలం, నరసాపురం JCJC.
2. వేముల సూర్య వంశీధర, S/o. చంద్రశేఖర్, హిందువు, పురుషుడు, 42 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నరసాపురం JCJC.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది. 21-03-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, అట్లు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku

In the Court of the Principal Junior Civil Judge, Tanuku

O.S. 294/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...Plaintiff
Vs
Thonta Krishnarao, another ...Defendants

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. తొంట కృష్ణారావు, S/o. చిన వెంకన్న, హిందువు, పురుషుడు, 57 సం॥లు, డో.నెం. 24-2-32/1, శంభునిపేట, పాలకొల్లు, పాలకొల్లు JCJC.
2. వేముల వెంకటలక్ష్మి, W/o. వర్ధనరావు, హిందువు, స్త్రీ, 38 సం॥లు, డో.నెం. 27-4-18, BC Tank వీధి, పాలకొల్లు, పాలకొల్లు JCJC.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది. 20-03-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, అట్లు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku

గ్రామపంచాయతీ కార్యాలయం, కొండంగి, కలిదిండి మండలం

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం. /2023 తేది.17-03-2023

కలిదిండి మండలం, కొండంగి గ్రామపంచాయతి ఏరియాలో క్రింది తెలిపిన పనులు చేయుటకు కాంట్రాక్టు పద్ధతిపై ముగ్గురు వ్యక్తులు ఒక సంవత్సరం ది. 01-04-2023 నుండి 31-03-2024 వరకు పనులు చేయుటకు కొండంగి గ్రామపంచాయతి కార్యాలయం నందు ది. 21-03-2023వ తేదీన ఉదయం 11 నుండి 12 గంటల వరకు టెండర్లు స్వీకరించబడును. ఆవిధంగా రాబడిన టెండర్లు అదేరోజు 12.30 నిమిషాలకు టెండరుదారుల సమక్షంలో తెరవబడును. మిగిలిన విషయములు కార్యాలయము పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	టెండర్లు దారుని వివరము	ధరావతు
1	కొండంగి ఫిట్టర్ (ఒక వ్యక్తి సేవలు)	రూ. 1000/-
2	యడవల్లి ఫిట్టర్ (ఒక వ్యక్తి సేవలు)	రూ. 1000/-
3	ఎలక్ట్రీషియన్ (ఒక వ్యక్తి సేవలు)	రూ. 1000/-

నోటీసు: 1. పూర్వం అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2. గ్రామపంచాయతి నిధులను బట్టి జీతాలు ఇవ్వబడును.
3. టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతి వారికి పూర్తి అధికారం కలదు.

సం/- **శ్రీమతి తిరుమలశెట్టి జ్యోతి, సర్పంచ్**, కొండంగి, కలిదిండి మండలం
సం/- **జి.శివన్నారాయణ, పంచాయతి కార్యదర్శి**, కొండంగి, కలిదిండి మండలం

గ్రామపంచాయితీ కార్యాలయము - గరగపర్రు

ఠి.క.నెం. 21/2023 తేది. 17-03-2023

టెండరు నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, గరగపర్రు గ్రామ పంచాయతీకి 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది.01-04-2023 నుండి 31-03-2024 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈ క్రింది వివరించిన ప్రకారం టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది.25-03-2023 సంవత్సరము తేదీన ఉదయం 11:00 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 12:00 గంటలకు టెండరు దారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గల వారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ.50/-లు ధరావత్తులు చెల్లించి సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణకు 5 పోస్టులు	రూ.50/-లు
2.	రక్షత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 4 పోస్టులు	రూ.50/-లు
3.	వీధి లైట్లు రిపేరు చేయువానికి 1 పోస్టు	రూ.50/-లు
4.	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ.50/-లు
5.	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 1 పోస్టు	రూ.50/-లు
6.	పారిశుధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ.50/-లు
7.	వీధి లైట్లు విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ.50/-లు
8.	స్టేషనరీ సామాన్లు సప్లయ్	రూ.50/-లు
9.	సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ	రూ.50/-లు

నోట్: గ్రామ పంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

సం/- **కానూరి రాజేష్ కుమార్**
పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ, గరగపర్రు
పాలకోడేరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా

గ్రామపంచాయితీ కార్యాలయము - కుముదవల్లి

ఠి.క.నెం. 21/2023 తేది. 17-03-2023

టెండరు నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, కుముదవల్లి గ్రామ పంచాయతీకి 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది.01-04-2023 నుండి 31-03-2024 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈ క్రింది వివరించిన ప్రకారం టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది.25-03-2023 సంవత్సరము తేదీన ఉదయం 11:00 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 12:00 గంటలకు టెండరు దారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గల వారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ.50/-లు ధరావత్తులు చెల్లించి సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణకు 8 పోస్టులు	రూ.50/-లు
2.	రక్షత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 4 పోస్టులు	రూ.50/-లు
3.	వీధి లైట్లు రిపేరు చేయువానికి 1 పోస్టు	రూ.50/-లు
4.	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ.50/-లు
5.	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 1 పోస్టు	రూ.50/-లు
6.	పారిశుధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ.50/-లు
7.	వీధి లైట్లు విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ.50/-లు
8.	స్టేషనరీ సామాన్లు సప్లయ్	రూ.50/-లు
9.	సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ	రూ.50/-లు

నోట్: గ్రామ పంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

సం/- **కానూరి రాజేష్ కుమార్ (ఇన్‌ఛార్జ్)**
పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ, కుముదవల్లి,
పాలకోడేరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయం, ఎస్.ఆర్.పి.అగ్రహారం, కలిదిండి మండలం

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం. /2023 తేది.17-03-2023

కలిదిండి మండలం, ఎస్.ఆర్.పి.అగ్రహారం గ్రామపంచాయతి ఏరియాలో క్రింది తెలిపిన పనులు చేయుటకు కాంట్రాక్టు పద్ధతిపై ముగ్గురు వ్యక్తులు ఒక సంవత్సరం ది. 01-04-2023 నుండి 31-03-2024 వరకు పనులు చేయుటకు ఎస్.ఆర్.పి.అగ్రహారం గ్రామపంచాయతి కార్యాలయం నందు ది. 21-03-2023వ తేదీన ఉదయం 1 నుండి 2 గంటల వరకు టెండర్లు స్వీకరించబడును. ఆవిధంగా రాబడిన టెండర్లు అదేరోజు 2.30 నిమిషాలకు టెండరుదారుల సమక్షంలో తెరవబడును. మిగిలిన విషయములు కార్యాలయము పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	టెండర్లు దారుని వివరము	ధరావతు
1	స్వీపర్ (ఒక వ్యక్తి సేవలు)	రూ. 1000/-
2	ట్యాంక్ వాచర్ (ఒక వ్యక్తి సేవలు)	రూ. 1000/-
3	ఎలక్ట్రీషియన్ (ఒక వ్యక్తి సేవలు)	రూ. 1000/-

నోటీసు: 1. పూర్వం అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2. గ్రామపంచాయతి నిధులను బట్టి జీతాలు ఇవ్వబడును.
3. టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతి వారికి పూర్తి అధికారం కలదు.

సం/- **పరసా వెంకటస్వామి, సర్పంచ్**, ఎస్.ఆర్.పి.అగ్రహారం, కలిదిండి మండలం
సం/- **జి.శివన్నారాయణ, పంచాయతి కార్యదర్శి**, ఎస్.ఆర్.పి.అగ్రహారం, కలిదిండి మండలం

గ్రామపంచాయతీ కార్యాలయము, పెన్నాడ అగ్రహారం

పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా

ఠి.క. నెం. /2023 తేది. 17-03-2023

టెండరు నోటీసు

పశ్చిమగోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, పెన్నాడ అగ్రహారం గ్రామంకి 2022-2023 సం॥నకు అనగా ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు ఈ దిగువ షెడ్యూల్‌లో ఉదహరించిన వివిధ పనులు కాంట్రాక్టు పద్ధతిపై చేయుటకు మరియు వివిధ రకములైన సామాగ్రి సరఫరా చేయు నిమిత్తం ది. 24-03-2023వ తేదీన మధ్యాహ్నం గం॥ 3.00 ని॥లకు సీల్డు టెండరు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం గం॥ 4.00 గం॥లకు అప్పటికి హాజరు కాబడిన టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు షెడ్యూల్ నందు చూపబడిన ఆయా టెండరు డిపాజిట్‌లు చెల్లించి అదేవిధముగా ఒక్కొక్క పోస్టునకు టెండరు దాకలు చేయవలెను. టెండరు దాఖలు చేయువారు షెడ్యూల్ నందు చూపబడిన టెండరు డిపాజిట్ చెల్లించి రశీదు జతపరచవలెను. సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములు ఈ కార్యాలయము పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చు.

వ.నెం.	షెడ్యూలు	పోస్టులు	కాలపరిమితి	టెండరు ధరావతు
1	PWS స్కీము పంపు ఆపరేటర్	1	1-4-2023 To 31-3-2024	Rs. 50.00
2	PWS స్కీము ట్యాంక్ వాచరు	2	1-4-2023 To 31-3-2024	Rs. 50.00
3	ఎలక్ట్రీషియన్	2	1-4-2023 To 31-3-2024	Rs. 50.00
4	గ్రీన్ అంబాసిడర్లు	2	1-4-2023 To 31-3-2024	Rs. 50.00
5	ప్రజారోగ్య సామానులు సప్లై చేయుటకు	1	1-4-2023 To 31-3-2024	Rs. 50.00
6	PWS స్కీము విడిభాగములు సప్లై చేయుటకు	1	1-4-2023 To 31-3-2024	Rs. 50.00
7	ఎలక్ట్రికల్ విడిభాగములు సప్లై చేయుటకు	1	1-4-2023 To 31-3-2024	Rs. 50.00
8	స్టేషనరీ సప్లై చేయుటకు	1	1-4-2023 To 31-3-2024	Rs. 50.00
9	ఫెర్రిక్ ఆలం సప్లై చేయుటకు	1	1-4-2023 To 31-3-2024	Rs. 50.00

సం/- **శ్రీమతి చిల్లా అనూష,** గ్రామ సర్పంచ్, గ్రామపంచాయతీ, పెన్నాడ అగ్రహారం, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా
శ్రీమతి కె.లక్ష్మి, పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతీ, పెన్నాడ అగ్రహారం, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా